రాష్ట్రంలో నియంత పాలన

- ఎన్నికల హామీలను విస్మరించిన కూటమి ప్రభుత్వం
- ప్రశ్నించే గొంతులను కేసులతో నొక్కే ప్రయత్నం
- సోషల్ మీడియాపై ఎకౌంట్లు సీజ్, ఆంక్షలతో నియంత్రించే యత్నం మానుకోవాలి
- వైఎస్సార్‌సీపీ యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షుడు జక్కంపూడి రాజా ఫైర్

రాజమహేంద్రవరం, జాతీయ వార్తా ప్రపంచం, సెప్టెంబర్ 16 : రాష్ట్రంలో చంద్రబాబు నియంత మాదిరిగా పాలన సాగిస్తున్నారని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా ఆరోపించారు.రాజమహేంద్రవరం ప్రెస్ క్లబ్‌లో మంగళవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.గడిచిన రెండేళ్లలో రాష్ట్రంలో ఎక్కడ చూసినా దాడులు, హింసాత్మక ఘటనలే కనిపిస్తున్నాయని రాజా ఆరోపించారు. సంక్షేమాన్ని ప్రభుత్వం గాలికొదిలేసిందని, ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను విస్మరించిందని విమర్శించారు. పోలీసు వ్యవస్థను తన చేతుల్లో పెట్టుకుని ప్రభుత్వం నియంతృత్వ పాలన సాగిస్తోందన్నారు. ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్న సోషల్ మీడియా కార్యకర్తలపై పెద్ద సంఖ్యలో కేసులు నమోదు చేస్తున్నారని, సీనియర్ జర్నలిస్టులపై సంబంధం లేని కేసులు పెట్టి భయభ్రాంతులకు గురిచేస్తున్నారని ఆరోపించారు.జర్నలిస్టులపై దేశద్రోహం వంటి కేసులు పెట్టి లొంగదీసుకునే ప్రయత్నం జరుగుతోందని అన్నారు.ఉద్యోగాలు వస్తాయనే నమ్మకంతో కూటమి ప్రభుత్వానికి ఓటు వేసిన నిరుద్యోగ యువతను కూడా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని విమర్శించారు. ప్రభుత్వాన్ని ప్రశ్నించిన వారిపై కేసులు పెట్టి జైలుకు పంపడమే విధానంగా మారిందన్నారు. ప్రభుత్వ తప్పులను ప్రశ్నించేందుకు ముందుకొస్తున్న వారిపై నిఘా పెట్టేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని రాజా ఆరోపించారు. వాట్సాప్ గ్రూపులు, ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్, యూట్యూబ్‌లో చురుగ్గా ఉండే వారి వివరాలను సేకరిస్తున్నారని అన్నారు. యూట్యూబర్లు, ఇన్‌ఫ్లుయెన్సర్లు, కోచింగ్ సెంటర్ల నిర్వాహకులు, ఉపాధ్యాయుల వివరాలు కూడా సేకరిస్తున్నారని ఆరోపించారు.పేరు, చిరునామా, వృత్తి తదితర వ్యక్తిగత వివరాలను సేకరించి నిఘా పెట్టే ప్రయత్నం జరుగుతోందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను గుర్తు చేస్తే కేసులు పెట్టి లోపల వేయడమే ప్రభుత్వ విధానంగా మారిందని విమర్శించారు. అధికార దుర్వినియోగం చేస్తూ పైకి మాత్రం ఫీల్‌గుడ్ ప్రభుత్వంగా ప్రచారం చేసుకుంటున్నారని అన్నారు.రాజమహేంద్రవరంలోని ప్రియాంక ఘటనతో పాటు రాష్ట్రవ్యాప్తంగా చిన్నారులు, మహిళలు, విద్యార్థులపై జరుగుతున్న అకృత్యాలు, హత్యలు, కబ్జాలు, డ్రగ్స్, గంజాయి, మద్యం అక్రమ విక్రయాలను నియంత్రించడంపై ప్రభుత్వం దృష్టి పెట్టడం లేదని ఆరోపించారు. హోంగార్డు నుంచి డీజీపీ వరకు ప్రభుత్వాన్ని ప్రశ్నించే వారిపై ప్రతాపం చూపించడానికే పోలీసు వ్యవస్థను ఉపయోగిస్తున్నారని అన్నారు.తిరుపతిలో స్టైఫండ్ వివరాలపై స్పష్టత ఇవ్వాలని అడిగిన విద్యార్థులపై పోలీసులు దౌర్జన్యానికి పాల్పడ్డారని రాజా ఆరోపించారు. విద్యార్థినులను కూడా పోలీసులు ఈడ్చుకెళ్లారని, విద్యార్థులను పోలీసు వాహనాల్లోకి ఎక్కించి దాడి చేశారని విమర్శించారు.అధికారం ఉంది కదా అని ఏం చేసినా చెల్లుతుందనే ధోరణి సరికాదన్నారు. ప్రతిపక్షంలో ఉన్న సమయంలో చంద్రబాబు, లోకేష్‌లు రోడ్లపైకి వచ్చి ప్రభుత్వాన్ని ప్రశ్నించిన విషయాన్ని గుర్తు చేసుకోవాలని సూచించారు. ఇప్పుడు యువత ప్రశ్నిస్తే వారిని ప్రజాస్వామ్య వ్యతిరేకులుగా చిత్రీకరించడం ఏమిటని ప్రశ్నించారు.మోసపోయిన యువత రోడ్లపైకి వస్తారన్న భయంతోనే వారి డిజిటల్ ప్రొఫైళ్లను సేకరిస్తున్నారని ఆరోపించారు. హామీలు అమలు చేయడం చేతకాకపోతే ప్రజలను క్షమాపణ కోరాలని చంద్రబాబుకు సూచించారు. కేవలం ముఖ్యమంత్రి పీఠం కోసం అబద్ధపు హామీలు ఇచ్చామని ఒప్పుకోవాలని అన్నారు.కోచింగ్ సెంటర్లపై దాడులు చేయించి లైసెన్సులు ఉన్నాయా లేదా అంటూ బెదిరింపులకు పాల్పడటం సరికాదన్నారు. ఎల్లవేళలా అధికారంలో ఉంటామని భావించవద్దని హెచ్చరించారు.ఈస్ట్ జర్మనీలోని స్టాసీ వ్యవస్థ, బెర్లిన్ గోడ కూల్చివేతను, ఈజిప్టులో హోస్నీ ముబారక్ పాలనకు వ్యతిరేకంగా జరిగిన యువత ఉద్యమాన్ని గుర్తు చేసుకోవాలని రాజా సూచించారు. శ్రీలంకలో యువత పోరాటంతో రాజపక్స రాజీనామా చేసిన విషయాన్ని ప్రస్తావించారు.సోషల్ మీడియాను నియంత్రించవచ్చేమో కానీ ప్రజల ఆవేదనను అణచివేయలేరని అన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రజల గొంతుకను అణచివేయాలనే ప్రయత్నాలు సరికావన్నారు. 1970లలో బీహార్ విద్యార్థి ఉద్యమం, అస్సాంలో యువత ఉద్యమాలు సృష్టించిన రాజకీయ ప్రకంపనలను కూటమి ప్రభుత్వం గుర్తుంచుకోవాలని హెచ్చరించారు.

డీఎస్సీపై ప్రశ్నిస్తే సోషల్ మీడియా ఖాతాల బ్లాక్ ఎందుకు?

డీఎస్సీ అంశంపై ప్రశ్నిస్తే సోషల్ మీడియా ఖాతాలను బ్లాక్ చేయడం, కంటెంట్‌ను తొలగించడం ద్వారా యువతకు జరిగిన అన్యాయాన్ని ఆపలేరని రాజా అన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఏపీ డీఎస్సీ అంశంపై అసెంబ్లీలో చేసిన వ్యాఖ్యలను గుర్తు చేశారు.తెలంగాణలో 45 రోజుల్లో డీఎస్సీ నిర్వహించామని చెప్పిన విషయాన్ని ప్రస్తావిస్తూ, ఏపీ డీఎస్సీపై మీ శిష్యుడే చేసిన వ్యాఖ్యలను గుర్తు చేసుకోవాలని చంద్రబాబును ఉద్దేశించి అన్నారు. మీ ప్రభుత్వంపై మాట్లాడిన తెలంగాణ ముఖ్యమంత్రి సోషల్ మీడియా ఖాతాలను బ్లాక్ చేసే దమ్ముందా? అని ప్రశ్నించారు.అమాయక ప్రజలు ఇచ్చిన అధికారాన్ని ఉపయోగించుకుని వారిపైనే నిఘా వ్యవస్థను ఏర్పాటు చేసి, ప్రశ్నించే గొంతులను అణచివేయడం సరికాదన్నారు. అంబేద్కర్ రాజ్యాంగాన్ని నియంతృత్వ ధోరణులతో మార్చాలని ప్రయత్నిస్తే యువత, ప్రజలు తిరగబడతారని హెచ్చరించారు. పోలీసు వ్యవస్థను ఉపయోగించి చేస్తున్న చర్యలు భవిష్యత్తులో ప్రభుత్వానికే ఎదురవుతాయని అన్నారు.వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో అత్యంత పారదర్శకంగా 1.35 లక్షల సచివాలయ ఉద్యోగాల నియామకం చేపట్టామని రాజా తెలిపారు. పోలీసు, వైద్య రంగాలతో పాటు ప్రైవేట్ రంగంలోనూ లక్షలాది మందికి ఉద్యోగాలు కల్పించామని పేర్కొన్నారు.ప్రభుత్వ ఖజానా పరిస్థితిపై కాగ్ నివేదికలో వెల్లడైన అంశాలను రాజా ప్రస్తావించారు. రాష్ట్ర ప్రభుత్వం కేవలం కొద్దిరోజుల నిర్వహణకు సరిపడే నిధులతోనే నడుస్తోందని, మిగిలిన కాలం అప్పులు, ఓవర్‌డ్రాఫ్టులపై ఆధారపడుతోందని ఆరోపించారు. ఇప్పటికైనా చంద్రబాబు కళ్లు తెరిచి ప్రజలకు ఇచ్చిన హామీల అమలుపై దృష్టి పెట్టాలని సూచించారు.రూ.3 వేల నిరుద్యోగ భృతి, జాబ్ క్యాలెండర్ తో పాటు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేకపోతే రాష్ట్రంలో ఒకప్పుడు నియంత పాలన సాగించిన ప్రభుత్వం ఉండేదని ప్రజలు మాట్లాడుకునే పరిస్థితి వస్తుందని జక్కంపూడి రాజా హెచ్చరించారు.

దక్షణాఫ్రికా సదస్సులో ఎంపీ పురందేశ్వరి

రాజమహేంద్రవరం, జాతీయ వార్తా ప్రపంచం, సెప్టెంబర్ 16 : దక్షిణాఫ్రికా, కేప్ టౌన్‌లో జరుగుతున్న 69వ కామన్వెల్త్ పార్లమెంటరీ సదస్సు (సీపీసీ)లో భారత పార్లమెంటరీ ప్రతినిధి బృందంతో కలిసి ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి పాల్గొన్నారు.పార్లమెంటరీ ప్రజాస్వామ్యం, అంతర్జాతీయ చట్టాలు, మారుతున్న ప్రపంచ వ్యవస్థ వంటి కీలక అంశాలపై జరుగుతున్న చర్చల్లో భారత్ తన అభిప్రాయాలను సమర్థవంతంగా వినిపిస్తోందని ఆమె పేర్కొన్నారు.కామన్వెల్త్ మహిళా పార్లమెంటేరియన్ (సీడబ్ల్యూపీ) చైర్‌పర్సన్‌గా, మహిళల రాజకీయ భాగస్వామ్యం, నాయకత్వం, సాధికారతతో పాటు ప్రజాస్వామ్య బలోపేతంపై జరిగే చర్చల్లో పాల్గొంటున్నట్లు ఎంపీ పురందేశ్వరి తెలిపారు.

అమరావతి ఉద్యమ నేత ధనేకుల రామారావు కన్నుమూత

సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్ నివాళి



అమరావతి, జాతీయ వార్తా ప్రపంచం, సెప్టెంబర్ 16 : 40 రోజులు జైలులో ఉన్నా నినాదం వీడలేదని కొనియాడిన నారా లోకేష్ ఏపీ రాజధాని అమరావతి పరిరక్షణ సమితి (జేఏసీ) సభ్యుడు, ఉద్యమకారుడు ధనేకుల రామారావు అనారోగ్యంతో కన్నుమూశారు. ఆయన మృతి పట్ల ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేశ్ తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. అమరావతి ఉద్యమంలో రామారావు పోషించిన కీలక పాత్రను, ఆయన చేసిన త్యాగాలను వారు స్మరించుకున్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు స్పందిస్తూ.. అమరావతి ఉద్యమం ప్రారంభమైన నాటి నుంచి రామారావు చురుకైన పాత్ర పోషించారని గుర్తు చేసుకున్నారు. రాజధాని కోసం సాగిన పోరాటంలో గత ప్రభుత్వ హయాంలో పెట్టిన అక్రమ కేసుల కారణంగా ఆయన జైలుకు కూడా వెళ్లారని చంద్రబాబు పేర్కొన్నారు. ధనేకుల రామారావు వంటి ఉద్యమకారుల త్యాగాలు, పోరాటాల వల్లే అమరావతి రాజధాని నిలబడిందని సీఎం ప్రశంసించారు. రామారావు ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, ఆయన కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. మరోవైపు, రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ కూడా ధనేకుల రామారావు మృతికి నివాళులు అర్పించారు. రామారావు మృతి బాధాకరమని, ఆయన సేవలు చిరస్మరణీయమని లోకేశ్ అన్నారు. అమరావతి ఉద్యమానికి ముందుండి నాయకత్వం వహించి, ఎన్నో కేసులు ఎదుర్కొన్నారని గుర్తుచేశారు. గత ప్రభుత్వ హయాంలో 40 రోజుల పాటు జైలులో నిర్బంధించినప్పటికీ, 'ఒకే రాష్ట్రం – ఒకే రాజధాని అమరావతి' అంటూ నినదించిన ఆయన పోరాట స్ఫూర్తి మరువలేనిదని లోకేశ్ కొనియాడారు. రామారావు కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని ప్రకటించారు.

సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు తొలి రాజభాషా కీర్తి పురస్కారం

విజయవాడ, సెప్టెంబర్ 16, 2026: సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు అధికారిక భాష హిందీ అమలులో అత్యుత్తమ కృషికి గాను తొలి రాజభాషా కీర్తి పురస్కారం లభించింది. భారత ప్రభుత్వ హోం వ్యవహారాల మంత్రిత్వ శాఖకు చెందిన రాజభాషా విభాగం ఆధ్వర్యంలో 2026 సెప్టెంబర్ 14–15 తేదీలలో నవీ ముంబైలో నిర్వహించిన అఖిల భారత రాజభాషా సదస్సులో ఈ ప్రతిష్ఠాత్మక పురస్కారం బ్యాంకుకు ప్రదానం చేయబడింది. ఈ సందర్భంగా ప్రథమ బహుమతిగా అందజేసిన రాజభాషా షీల్డ్‌ను బ్యాంకు మేనేజింగ్ డైరెక్టర్ & సీఈఓ శ్రీ కల్యాణ్ కుమార్ గారు గౌరవనీయ కేంద్ర హోం వ్యవహారాలు మరియు సహకార శాఖ మంత్రి అమిత్ షా గారి చేతుల మీదుగా స్వీకరించారు. అధికారిక భాషా విధానాన్ని సమర్థవంతంగా అమలు చేయడం, హిందీ భాషను ప్రోత్సహించడం మరియు ప్రచారం చేయడం, అలాగే అధికారిక భాషా విధానానికి బ్యాంకు చూపుతున్న నిరంతర నిబద్ధతకు ఈ పురస్కారం గుర్తింపుగా నిలుస్తుంది. ఈ సందర్భంగా బ్యాంకు ద్విభాషా అంతర్గత పత్రిక 'సెంట్రలైట్' 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రత్యేకంగా రూపొందించిన లిలిహెరిటేజ్ ఎడిషన్'లిలిను కూడా ఆవిష్కరించారు. అదేవిధంగా, సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా 115 సంవత్సరాల గౌరవప్రదమైన ప్రస్థానాన్ని ప్రతిబింబించే ప్రత్యేక ప్రదర్శనను బ్యాంకు ఏర్పాటు చేసింది. ఈ ప్రదర్శనలో బ్యాంకు వారసత్వం, నూతన ఆవిష్కరణ కార్యక్రమాలు, అధికారిక భాషా రంగంలో సాధించిన విజయాలు, అలాగే బ్యాంకు అభివృద్ధి ప్రస్థానాన్ని వివిధ నమూనాలు మరియు ప్రదర్శనల ద్వారా ఆవిష్కరిం చారు. ఈ ప్రతిష్ఠాత్మక పురస్కారం సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అధికారిక భాష అమలు మరియు హిందీ భాష ప్రోత్సాహంలో చేస్తున్న నిరంతర కృషికి లభించిన గౌరవప్రదమైన గుర్తింపుగా నిలిచింది.

వరుసగా మూడో ఏడాది ఇండియన్ బ్యాంక్‌కు రాజభాషా కీర్తి పురస్కారం

రాజభాష అమలులో అత్యుత్తమ ప్రతిభకు ద్వితీయ బహుమతి

నవీ ముంబై, జాతీయ వార్తా ప్రపంచం, సెప్టెంబర్ 16 : దేశంలోని ప్రముఖ ప్రభుత్వ రంగ బ్యాంక్ ఇండియన్ బ్యాంక్‌కు 2025–26 సంవత్సరానికి రాజభాషా కీర్తి పురస్కారం లభించింది. అధికార భాషా విధానం అమలులో అత్యుత్తమ పనితీరుకు గాను ద్వితీయ బహుమతిని అందుకుంది. నవీ ముంబైలోని సిడ్కో ఎగ్జిబిషన్ సెంటర్‌లో నిర్వహించిన 6వ అఖిల భారత రాజభాషా సదస్సులో జరిగిన హిందీ దివస్ వేడుకల్లో ఈ పురస్కారాన్ని ప్రదానం చేశారు.

ఇండియన్ బ్యాంక్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శివ బజరంగ్ సింగ్ ఈ అవార్డును కేంద్ర హోంశాఖ సహాయ మంత్రులు బండి సంజయ్ కుమార్, నిత్యానంద్ రాయ్ చేతుల మీదుగా అందుకున్నారు. రాజభాషా కార్యదర్శి అన్షులీ ఆర్య ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. వరుసగా మూడో ఏడాది ఈ పురస్కారం దక్కడం విశేషం.

చెన్నై కార్పొరేట్ కార్యాలయానికి టోలిక్ రాజభాషా సమ్మాన్

సదస్సు రెండో రోజైన సెప్టెంబర్ 15న ఇండియన్ బ్యాంక్ చెన్నై కార్పొరేట్ కార్యాలయానికి టోలిక్ రాజభాషా సమ్మాన్–ఉత్తమ విభాగంలో పురస్కారం లభించింది. కాంచీపురం, పుదుచ్చేరి జోనల్ కార్యాలయాలకు ప్రశంసనీయ విభాగంలో గుర్తింపు లభించింది. ఈ సందర్భంగా ఇండియన్ బ్యాంక్ ప్రచురించిన 'మై దిల్లీ హూన్' కాఫీ టేబుల్ పుస్తకాన్ని కూడా ఆవిష్కరించారు. రాజభాషా విధానాన్ని సమర్థంగా అమలు చేయడంతోపాటు, వినియోగదారులకు వారి భాషలోనే బ్యాంకింగ్ సేవలు అందించేందుకు బ్యాంక్ కట్టుబడి ఉందని అధికారులు తెలిపారు.

మిర్యాలగూడ డంపింగ్ యార్డ్‌ను సందర్శించిన మున్సిపల్ చైర్మన్

మిర్యాలగూడ, జాతీయ వార్తా ప్రపంచం, సెప్టెంబర్ 16 : మిర్యాలగూడ పట్టణంలోని డంపింగ్ యార్డ్ ను బుధవారం మున్సిపల్ చైర్ పర్సన్ చిలుకూరి సుధా బాలకృష్ణ, మున్సిపల్ కమిషనర్ శ్రీజా రెడ్డి తో కలిసి పరిశీలించారు. డంపింగ్ యార్డ్ లో పారిశుద్ధ్య నిర్వహణ చెత్త సేకరణ వ్యర్థాల నిర్వహణకు సంబంధించిన పలు అంశాలను పరిశీలించి అధికారులతో చర్చించారు. పలు సూచనలు సూచించారు. ఈ కార్యక్రమంలో వన్ టౌన్ పట్టణ అధ్యక్షుడు కోడి రెక్క ఇంద్ర కుమార్, కాంగ్రెస్ నాయకులు బండి యాదిరెడ్డి, రుణాల్ రెడ్డి, కౌన్సిలర్స్, ఇన్చార్జిలు, కాంగ్రెస్ నాయకులు మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

TMB Tamilnad Mercantile Bank Ltd Be a step ahead in life
CIN:L65110TN1921PLC001908

తమిళనాడు మర్కంటైల్ బ్యాంక్ లిమిటెడ్
నరసరావుపేట బ్రాంచ్, డి.నెం:-9-7-40, 9-7-40ఎ & 9-7-41, అరుండల్‌పేట, నరసరావుపేట బ్రాంచ్, పల్నాడు జిల్లా - 522601, ఫోన్: 08647-220507, మొబైల్: 7032720506
ఇ-మెయిల్ ఐడి: narasaraopet@tmbank.in

తమిళనాడు మర్కంటైల్ బ్యాంక్ లిమిటెడ్, నరసరావుపేట బ్రాంచ్
స్థిరాస్తుల అమ్మకం యొక్క అమ్మకపు ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) మరియు 9(1) యొక్క నిబంధనలతో చదవబడు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద బ్యాంకుకు తాకట్టు/చార్జ్ చేయబడిన స్థిరాస్తుల అమ్మకానికి సంబంధించిన వేలం అమ్మకపు ప్రకటన.

[illegible] 31-08-2026 నాటికి రూ.15,64,256.69 [illegible] 14-10-2026న విక్రయించబడును.

రిజర్వ్ ధర రూ.18,46,500/- [illegible] మరియు బయానా రూ.1,84,650/- [illegible]	
బయానా దాఖలు మరియు వేలం ప్రదేశం: తమిళనాడు మర్కంటైల్ బ్యాంక్ లిమిటెడ్, నరసరావుపేట బ్రాంచ్, డోర్ నెం:-9-7-40, 9-7-40ఎ & 9-7-41, అరుండల్‌పేట, నరసరావుపేట బ్రాంచ్. పల్నాడు జిల్లా - 522601, narasaraopet@tmbank.in, మొబైల్ నెం. 7032720506	
వేలం అమ్మకం తేదీ మరియు సమయం: 14-10-2026న మ.03:00 గం.లకు.	
కనీస ధర: రూ.18,46,500/- [illegible]	

అమ్మకానికి ఉన్న స్థిరాస్తుల వివరాలు:
[illegible] సర్వే నెం. 282/22 [illegible] ప్లాట్ నెం.21 [illegible] 80.66 చ.గ.లు లేదా 67.44 చ.మీ.ల [illegible] 20 అడుగుల వెడల్పు రోడ్డు., [illegible] ప్లాట్ నెం.21 [illegible] ప్లాట్ నెం.8, [illegible]
గమనిక 1) అమ్మకపు ప్రకటన వెబ్‌సైట్‌లో (www.tmb.bank.in) కూడా అప్‌లోడ్ చేయబడింది/ప్రచురించబడింది. [illegible] www.tmb.bank.in / నరసరావుపేట బ్రాంచ్‌ను సంప్రదించగలరు.
[illegible] (www.tmb.bank.in)లో [illegible]

ప్రదేశం: నరసరావుపేట
తేది: 11-09-2026
అధీకృత అధికారి,
తమిళనాడు మర్కంటైల్ బ్యాంక్ లిమిటెడ్, నరసరావుపేట బ్రాంచ్ తరఫున

IndusInd Bank
ఇండస్‌ఇండ్ బ్యాంక్ లిమిటెడ్
నెం. 1-10-72, 3వ అంతస్తు, అశోక జనార్దన ఛాంబర్స్, బేగంపేట్, హైదరాబాద్-500016.

SARFAESI యాక్ట్, 2002 క్రింద ఇ-వేలం అమ్మకపు ప్రకటన నోటీసు
సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002
(ఇకమీదట సదరు చట్టముగా రిఫర్ చేయబడును) క్రింద స్థిరాస్తి యొక్క అమ్మకం.
[illegible]

రుణగ్రహీత పేరు	మెస్సర్స్ శృతి ఇండస్ట్రీస్
సహ-రుణగ్రహీతలు/హామీదారులు	1) దారపురెడ్డి శ్రీనివాస్, 2) దారపురెడ్డి కళ్యాణి
13(2) నోటీసుల ప్రకారం బకాయి మొత్తం	రూ. 1,38,55,373.84/- [illegible] నెం. 652000016101లో 01.09.2025 నుండి చెల్లింపు తేదీ వరకు [illegible]
31-08-2026 నాటికి బకాయి మొత్తం	రూ. 1,53,66,367.84/- [illegible]
స్వాధీనత స్వభావము	భౌతిక స్వాధీనత
బిడ్డు పెంపుదల	రూ. 50,000/- (రూపాయలు యాభై వేలు మాత్రమే)
వేలం విధానము	ఇ-వేలం

స్థిరాస్తుల వివరణ: ఆస్తి నెం. 1: (లొకేషన్: అక్షాంశము & రేఖాంశము: 16.998958, 81.780765): దారపురెడ్డి శ్రీనివాస్ & దారపురెడ్డి కళ్యాణిల పేరిట ఉన్న రిజిస్టర్డ్ గిఫ్ట్ డీడ్ డాక్యుమెంట్ నెం. 5412/2004, తేది: 09.08.2024 ప్రకారం, తూర్పు గోదావరి జిల్లా, రాజమహేంద్రవరం జిల్లా రిజిస్ట్రీ, రాజమహేంద్రవరం మున్సిపల్ కార్పొరేషన్, 26వ వార్డు, రాజమహేంద్రవరం, [illegible] టి.ఎస్. నెం. 1939/1బిలో ప్లాట్ నెం. 589 గల స్థలంలో 132.61 చదరపు గజాలు [illegible] డి.నెం. 45-29-20/1, డి.నెంబ. 45-18-6 మరియు 45-18-6/1 [illegible] తూర్పు: ప్లాట్ నెం. 590 భవనము సైట్ 44.10, దక్షిణం: ప్లాట్ నెం. 595 కళ్యాణ మండపం సైట్ 26.6, పడమర: కళ్యాణ మండపం సైట్ 45.3, ఉత్తరం: రోడ్డు 26.6. పైన తెలిపిన సరిహద్దులలో 132.61 చదరపు గజాలు లేదా 110.87 చదరపు మీటర్ల స్థలంలో [illegible] 1 హెచ్‌పి మోటార్, విద్యుత్ సర్వీస్ కనెక్షన్లు 066446, 071504, 035044, 028766, అన్ని సులభతరమైన నిర్దేశిత హక్కులు.
ఇ-వేలం తేదీ మరియు సమయం: 27/10/2026న ఉ. 10.00 గంటల నుండి ఉ. 11.00 గంటల వరకు 5 నిమిషాల చొప్పున అపరిమిత పొడిగింపుతో [illegible]

రిజర్వు ధర రూ. 1,58,50,423/- [illegible]
ధరావత్తు రూ. 15,85,043/- [illegible]
RTGS/NEFT/ఫండ్ ట్రాన్స్‌ఫర్ ద్వారా "ఇండస్ ఇండ్ బ్యాంక్ లిమిటెడ్", ఖాతా నెం. 00043564604005, IFSC: INDB000004 నందు జమ చేయవలెను.

ఆస్తుల యొక్క తనిఖీ తేది:	14/10/2026న ఉ. 11.00 గంటల నుండి మ. 01.00 గంటల మధ్య, కుమారి జి.వి.ఎల్. ప్రసన్న, మొబైల్ నెం. 9030929327, godavarthi.prasanna@indusind.com
బిడ్డు దాఖలుకు తేది (ఇ-వేలం)	26/10/2026న సా. 04.00 గంటల వరకు
బ్యాంకుకు తెలిసినంత వరకు ఆస్తిపై తాకట్టు రుణభారముల వివరాలు	బ్యాంకుకు దీని గురించి ఎటువంటి సమాచారం లేదు.
ఈ ఆస్తిపై చేసిన క్లెయిము ఏదైనా ఉన్నచో దానితో కలుపుకొని మరియు సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తెలిసిన ఏదేని ఇతర బకాయిలు మరియు విలువ	బ్యాంకుకు తెలిసినంత వరకు ఏమీ తెలియదు.

ఈ ప్రచురణ సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) క్రింద రుణగ్రహీత/హామీదారులకు ముప్పై (30) రోజుల నోటీసుగా కూడా ఉండును. [illegible] https://www.indusinbank.com లో [illegible] https://www.bankeauctions.com [illegible]

వేలం ప్రొవైడర్ పేరు	మెస్సర్స్ సి1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్
చిరునామా	గల్ఫ్ పెట్రో కెమ్, బిల్డింగ్ నెం. 301, 1వ అంతస్తు, ఉద్యోగ్ విహార్, ఫేజ్-2, గుర్గావ్, హర్యానా-122015
సంప్రదించు వ్యక్తి	శ్రీ పి. ధరణి కృష్ణ
సంప్రదించు నెం.	+91 9948182222

ప్రదేశం: హైదరాబాద్
తేది: 15-09-2026
అధీకృత అధికారి,
ఇండస్‌ఇండ్ బ్యాంక్ లిమిటెడ్

ఇండియన్ బ్యాంక్ Indian Bank
ALLAHABAD
స్ట్రెస్డ్ అస్సెట్స్ మేనేజ్‌మెంట్ బ్రాంచ్
5-1-679 సురభి ఆర్కేడ్, బ్యాంక్ స్ట్రీట్,
కోఠి, హైదరాబాద్ 500001

ఉద్దేశపూర్వక ఎగవేతదారునిగా వర్గీకరిస్తూ, ఉద్దేశపూర్వక ఎగవేతదారుల గుర్తింపు కమిటీ తీసుకున్న నిర్ణయం/ఆమోదాన్ని రుణగ్రహీత/హామీదారునికి తెలియజేస్తూ లేఖ
దిగువ వారికి, 1) రుణగ్రహీత కంపెనీ: మెస్సర్స్ [illegible] 6-3-609/147/ఎ, ఆనందనగర్ కాలనీ, [illegible] హైదరాబాద్. 500 004
ఫ్యాక్టరీ చిరునామా: ప్లాట్ నెం.17/9, [illegible] కర్నూలు జిల్లా - 518301
2) ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్: శ్రీ [illegible] 305, [illegible] హైదరాబాద్ - 500048, తెలంగాణ
3) ప్రమోటర్ డైరెక్టర్: శ్రీమతి శ్రీలక్ష్మి [illegible] డి.నెం. 15-439-1, 15-439-2, 15-439-3, [illegible] కర్నూలు - 518301
4) రిటైర్డ్ ప్రమోటర్ డైరెక్టర్: శ్రీమతి [illegible] ప్లాట్ నం. 4, [illegible] నెం. 6, [illegible] - 1, [illegible] హైదరాబాద్- 500044, తెలంగాణ.
5) రిటైర్డ్ ప్రమోటర్ డైరెక్టర్: శ్రీ [illegible] ఇం.నెం. 2/191, [illegible] 1వ కాలనీ, [illegible] కర్నూలు జిల్లా - 518301
6) రిటైర్డ్ డైరెక్టర్: శ్రీమతి [illegible] 2/191, [illegible] 1వ కాలనీ, [illegible] కర్నూలు - 518301
7) రిటైర్డ్ డైరెక్టర్: శ్రీ [illegible] ఇంటి నెం. 2/191, [illegible] 1వ కాలనీ, [illegible] కర్నూలు జిల్లా - 518301
మేడమ్/డియర్ సార్,
[illegible] 31.03.2014న ఎన్‌పిఏగా మారింది. 14.08.2026 నాటికి మొత్తం బకాయి ఉన్న మొత్తం రూ.109.23 కోట్లు, [illegible] (WDIC) 03.02.2024న [illegible] (SCN) [illegible]
నేపథ్యం: ఉద్దేశపూర్వక ఎగవేతదారుల గుర్తింపు కమిటీ (WDIC), 03.02.2024న జరిగిన తన సమావేశంలో, [illegible]
ఉద్దేశపూర్వక ఎగవేతకు గల కారణాలు:

నిధుల మళ్లింపు -- 2.1.3(బి): [illegible] 2.2.1(ఆ): [illegible]	[illegible] IOB ద్వారా [illegible] (రూ.కోట్లలో)

మంజూరు తేది	లబ్ధిదారు	మొత్తం
28/06/2012	[illegible]	5.20
29/06/2012	[illegible]	1.76
మొత్తం		6.96

2.2.1(డి): [illegible]	[illegible] 14.11.2012న [illegible] రూ.7.00 లక్షలు మరియు 15.11.2012న [illegible] రూ.93.00 లక్షలు [illegible]

[illegible] 2.1.3(బి), 2.2.1(ఏ) & 2.2.1(డి) [illegible] WDIC [illegible] (SCN) [illegible]
SCN జారీ మరియు దానికి ప్రతిస్పందన:
[illegible] 06.03.2024న [illegible] SCN [illegible] 03.12.2024న [illegible] 22.03.2024న [illegible] WDICకి [illegible]
WDIC (రెండవ దశ) 18.08.2026న ఈ క్రింది సభ్యులతో సమావేశం నిర్వహించింది:
1. చీఫ్ జనరల్ మేనేజర్ [illegible], చైర్‌పర్సన్
2. జనరల్ మేనేజర్ [illegible], సభ్యుడు
3. జనరల్ మేనేజర్ [illegible], సభ్యుడు
4. జనరల్ మేనేజర్ [illegible], సభ్యుడు
ఉద్దేశపూర్వక ఎగవేతదారుల గుర్తింపు కమిటీ (స్టేజ్ 2) జారీ చేసిన ఉత్తర్వు:
[illegible] 06.03.2024 [illegible] SCN WDIC [illegible] 19.08.2016 [illegible] WDIC [illegible] 11.04.2016న SCN [illegible] 22.04.2016 మరియు 16.05.2016 [illegible] 06.03.2024న [illegible] SCN [illegible] 30.06.2016న [illegible] CBI, BS & FCలో 16.01.2017 [illegible] FIR No. 02 [illegible] FIR [illegible]
- [illegible] 22.03.2024న SCNకు [illegible]
- [illegible]
- [illegible] SCNకు [illegible]

[illegible] 2.2.1(ఏ) & 2.2.1(డి)తో పాటు 2.1.3(బి) [illegible] (WDRC)కి [illegible]
[illegible] WDRC [illegible] WDIC [illegible] RBI [illegible] WDRC [illegible]
[illegible] 15 రోజుల [illegible] WDRC [illegible] WDRC [illegible] RBI [illegible] RBI, CIBIL [illegible]
[illegible]

బ్రాంచ్ మేనేజర్ పేరు: శ్రీ [illegible]
స్కేల్: V
అసిస్టెంట్ జనరల్ మేనేజర్
తేది: 03.09.2026
ఉద్దేశపూర్వక ఎగవేతదారుల గుర్తింపు కమిటీ (WDIC) తరఫున